## ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

* కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రిక కు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను
* బాన్సువాడ టౌన్, కామారెడ్డి టౌన్, కామారెడ్డి ఆర్బి, బిచ్కుంద, బీర్కూర్, తాడ్వాయి, లింగంపేట, నస్రుల్లాబాద్, మండలాలకు రిపోర్టర్లు కావలెను
* కనీస విద్యార్హత ఉంటే సరిపోతుంది. మిగతా వివరాలకు

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

96665 56646



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం 10 డిసెంబర్ 2025 పేజీలు:9


### ఎన్నికల కోసం ప్రొసైడింగ్ అధికారులకు

# విస్తృత శిక్షణ



**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 9 (ప్రజా జ్యోతి)**
సిరికొండ మండలంలో గ్రావ ుపంచాయతీ రెండవ సాధారణ ఎన్నికలను విజయ వంతం గానిర్వహించేందుకు మంగళ వారం కేజీ దాస్ ఫంక్షన్ హాల్‌లో ప్రొసైడింగ్ అధికారులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా, శాంతియుతంగా సాగాలన్న లక్ష్యంతో

• మిగతా 2లో



# ప్రశాంతంగా పల్లె పోరు ప్రచారం

- అభ్యర్థులంతా ఎక్కడికక్కడే గప్‌చుప్
- ఐదు గంటలకు ప్రచారం బంద్
- అభ్యర్థుల్లో గెలుపు పై అలజడి
- నువ్వా నేనా తారా స్థాయికి చేరిన పోటీ
- ఈసీ ఆంక్షలు అమలు చేస్తున్న సిబ్బంది
- కట్టుదిట్టమైన చర్యలు
- ప్రశాంత వాతావరణంలో ఎన్నికలకు చర్యలు

**రామారెడ్డి డిసెంబర్ 09 (ప్రజా జ్యోతి)**
స్థానిక ఎన్నికలలో భాగంగా రెండవ పంచాయతీ ఎన్నికలు వాడివిడిగా ప్రచారం ముగిసింది. రామారెడ్డి మండల కేంద్రంలో మంగళవారం సాయంత్రం ఐదు గంటల వరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈసీ నిబంధనల ప్రకారం ప్రచారాన్ని ప్రశాంతంగా ముగించిన అభ్యర్థులు

**అభ్యర్థులంతా గప్చుప్..!**
ఎక్కడికక్కడే అభ్యర్థులు తమ తమ ఇళ్లలో ఉన్నట్టే ఉంటూ రహస్యంగా తమలైన శైలిలో ఓటు బ్యాంకు కోసం రహస్యంగా ఓటర్ ల ఇళ్లలో గుట్టు చప్పుడు కాకుండా ఎవరి కంట పడకుండా చాప కింద

• మిగతా 2లో



### మొదటి దశ పోలింగ్ సిబ్బంది

# ర్యాండమైజేషన్ పూర్తి



కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 9. (ప్రజాజ్యోతి)
గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా మొదటి దశలో ఎన్నికలు జరిగే మండలాల పోలింగ్ సిబ్బంది తుది ర్యాండమైజేషన్ ప్రక్రియను మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్

• మిగతా 2లో

### మొదటి విడత ఎన్నికలకు ఏర్పాట్లు

# పూర్తి చేయాలి

## – రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

**కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 9. (ప్రజాజ్యోతి)**
2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు – 2025 సందర్భంగా ఈ నెల 11వ తేదీన జరగనున్న మొదటి విడత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి స్థాయిలో చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఎన్నికల సంఘం కమిషన్ సభ్యులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, సాధారణ, వ్యయ పరిశీలకులు, జిల్లా పంచాయతీ అధికారులతో ఎన్నికల నిర్వహణ, పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు తీసుకోవలసిన చర్యలు, ఓట్ల లెక్కింపు, ఉప సర్పంచ్ ఎన్నిక, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఓటర్ల ప్రభావిత అంశాలను అరికట్టడంపై సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మొదటి విడతలో రాష్ట్రంలోని 3 వేల 834 గ్రామపంచాయతీ సర్పంచ్, 27 వేల 628 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని,

• మిగతా 2లో



# మొదటి విడత ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

ఇందు కొరకు 37 వేల 562 పోలింగ్ కేంద్రాలలో 56 లక్షల 19 వేల 430 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారని తెలిపారు. సర్పంచ్ స్థానానికి 12 వేల 960 మంది, వార్డు సభ్యుల స్థానానికి 65 వేల 455 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారని తెలిపారు. పంచాయతీ ఎన్నికలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. పోలింగ్, కౌంటింగ్ సమయాలలో జాగ్రత్తలు వహించాలని, ఎన్నికల ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ , జిల్లా ఎస్పీ , సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడత గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు నిర్వహించడానికి పూర్తి ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికలు నిర్వహించే అధికారులకు పోలింగ్, ఇతర పోలింగ్ అధికారులకు శిక్షణ అందించి పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సూక్ష్మ పరిశీలకులకు శిక్షణ అందించడం జరుగుతుందని, ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తి చేయడం జరిగిందని, పోలింగ్ కేంద్రాలలో సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు. ఆయా మండల కేంద్రాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రంలో కౌంటర్లు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బందోబస్తు, పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత ఓట్ల లెక్కింపు, ఉప సర్పంచ్ ఎన్నిక సజావుగా జరిగేలా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు.ఎన్నికల సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ మొదటి విడత ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.

## ప్రశాంతంగా పల్లె పోరు ప్రచారం

నీరులా ప్రజానీ ముంబారంగా సాగించుకుంటున్న వైనం. ఈ విషయమై ఒకరి కంటే ఒకరు పోటాపోటీన రహస్య ప్రచారం

**అభ్యర్థులకు గెలుపు పై అలజడి..!**

రెండవ గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ముఖ్యంగా ఎలక్షన్ కోడ్ అమన్ లో నుండి రిజర్వేషన్ ఖరార్ అయిన నుండి నామినేషన్ల పర్వం ముగిసిన నుండి అదేవిధంగా విడ్రాల నుండి ఉపశమనం పొందిన పోటీదారులు గుర్తులు కేటాయించగానే గెలుపు గుర్రాలు తక్షణమే తమ గుర్తులు ప్రింట్ వేసి ప్రచారాన్ని ముమ్మరం చేసి వాడివేడిగా నువ్వా నేనా అన్నట్లుగా గ్రామంలో హొరాహొరీగా ప్రచారాన్ని మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు ముగించడం జరిగింది.

**నువ్వా నేనా గెలుపుపై..!**

సర్పంచ్ పదవి కోసం అభ్యర్థులు పడని పాటు లేవు మొక్కని మొక్కలు లేవు ఇంటి దేవుడునైనా ప్రతిరోజు మొక్కుతారో లేదో కానీ ఓటర్ మహాశయులను ప్రొద్దున లేవగానే అక్కా తమ్ముడు అన్నా చెల్లి అంటూ దండాలు పెట్టుకుంటూ ప్రచారాన్ని ముమ్మారంగా ప్రచారం చేసుకుంటూ ఓటు తమకే వేయండి అంటూ ఒకరికి ఒకరు పై చేయి దిశగా ఓటర్ మహాశయులను బుజ్జగించారు.

**అభ్యర్థులు గెలుపు పై తమలో అలజడి..!**

గెలుపు దిశగా ఎన్నికలవేళ ఆయన సందర్భంగా ఎన్నికల ముగిసిన ఎవరు గెలుస్తారో అని అభ్యర్థురాలు అలజడి మొదలైంది. ఇదే దిశగా రహస్యంగా ఓటర్ నాడీని పసిగట్టేందుకు నానా ప్రయత్నం చేస్తున్నారు. గెలుపు పై ధ్యేయంగా డబ్బు మద్యం వీలైతే మటన్ చికెన్ పంపిణీకి కూడా వెనకాడకుండా భారీ భారీ స్కెచ్ లు వేసుకుంటున్న వైనం?

**మద్యం డబ్బు పంపిణీ జరుగుతుందా..?**

ఇకపోతే అభ్యర్థులలో పోటాపోటీ పెరుగుతున్న తరుణంలో గెలుపు పై ఆశతో నగదు గాని మద్యం గాని వీలైతే నానా రకాల ఒప్పందాలు కుదుర్చుకొని ఓటర్ నాడీని బలోపేతం చేసుకునేందుకు మెజార్టీ దిశగా తమదైన శైలిలో ప్రజలకు అందుబాటులో ఉండి అప్పటికప్పుడే నానా రకాల మాటలతో మభ్యపెట్టే దిశగా గెలుపు పై ధ్యేయంగా బుజ్జగింపులు జరుపుతున్నారు.

ఇంత జరిగిన భద్రతా సిబ్బంది..?

జరుగుతున్న ఎన్నిక ల దృశ్య ఈసీ ఆంక్షలు మేరకు ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం ఎన్నికల అధికారులు, అదేవిధంగా పోలీసులు,వారి వారి పనులలో నిమగ్నమయ్యారు. రాత్రి పగలు తేడా లేకుండా నగదు మద్యం పంపిణీ జరగకుండా సజావుగా శాంతియుతంగా ఎన్నికలు జరిపే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని బాధ్యతగల ఎన్నికల సిబ్బంది, అదేవిధంగా పోలీస్ సిబ్బంది. పోలీస్ పహారా మధ్య వాహనాలతానికి, గ్రామంలోని ప్రధాన కూడలలో గస్తీని గట్టిగా పెంచడం జరిగింది. ఇదే అదునుగా ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సందర్భంగా ఎవరైనా అక్రమ మద్యం నగదు పంపిణీ చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా ఎన్నికల నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుందని పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా అన్ని రకాల ఏర్పాట్లను చేస్తున్నారు.

**ప్రశాంతంగా ఎన్నికలు జరిగే దిశలో..!**

మండలంలోని బి ఎల్ వో లు ఓటర్ స్లిప్పులను ఇంటింటికి పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా ఉన్నత అధికారులు బాధ్యతాయుతంగా అధికారులకు ఎన్నికల విధులను కేటాయించారు. వారు చేయవలసిన పని ఎవరు ఏ విధంగా చేయాలో ట్రైన్ అయినా అధికారులను సిద్ధం చేయడం జరిగింది. తదుపరి ఎన్నికల సామాగ్రితోపాటు బూత్ స్థాయి అధికారులు, ప్రిసైడింగ్ ఆఫీసర్లు సంసిద్ధంగా వారి వారి క్లస్టర్లకు పంపడం జరిగింది. ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు వికలాంగులకు, వృద్ధులకు, అనారోగ్య బాధితులకు, దీర్ఘకాలిక బాధితులకు సహాయార్థం వైద్య సిబ్బందిని కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వారు ఓటు వేసేందుకు బూతులను తెలిపే సిబ్బందిని కూడా ప్రిపేర్ చేయడం జరిగింది. ముఖ్యంగా త్రాగునీరు, ఎన్నికలు పూర్తయ్యే వరకు విద్యుత్ నిరంతరం సరఫరా అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని,ప్రభుత్వ ఆదేశాల ప్రకారం కట్టుదిట్టంగా అధికారులు వ్యవహరించాలని తదుపరి పోలీస్ పహారా మధ్య ఎలాంటి గొడవలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను ముగించాలని అధికారులకు ఆదేశాలు.

### ఎన్నికల కోసం ప్రొసైడింగ్ అధికారులకు

# విస్తృత శిక్షణ

అధికారులు పాల్గొన్న ఈ శిక్షణా శిబిరం అత్యంత శ్రద్ధగా జరిగింది.కార్యక్రమానికి జిల్లా ఎన్నికల అధికారి (డీఈవో) అశోక్‌కుమార్, మాస్టర్ ట్రైనర్ చంద్రశేఖర్, డి ఎల్ పి ఓ శ్రీనివాస్, ఎంపీడీవో కేఆర్ మనోహర్ రెడ్డి, ఆర్వోలు రజిని కుమార్, సత్యనారాయణ తదితరులు హాజరై కీలక సూచనలు అందించారు.అధికారులు తమ ప్రసంగంలో ఎన్నికల నిర్వహణలో ప్రొసైడింగ్ ఆఫీసర్ల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రత్యేకంగా పోలింగ్ స్టేషన్ ఏర్పాట్లు,ఓటర్లను సక్రమంగా లైన్లో నిలబెట్టడం,ఓటర్ల గుర్తింపుని ఖచ్చితంగా పరిశీలించడం,బ్యాలెట్ పేపర్‌ను సరిగ్గా మడిచే విధానం,

ఓటర్‌కు చెప్పవలసిన సూచనలు చెప్పకూడనివి,సీక్రసీ రూమ్ నిర్వహణ,అడ్డంకులు, వివాదాల సమయంలో తీసుకోవాల్సిన చర్యలు,క్లోజింగ్ ప్రక్రియలు, సీలింగ్, కవర్లో ప్యాకింగ్,పోలింగ్ మెటీరియల్‌ను రిటర్నింగ్ అధికారి వద్దకు సురక్షితంగా చేరవేయడంఅంటూ ఒక్కో అంశాన్ని విడమరిచి వివరించారు.ఎన్నికల నాడు ఏవైనా అత్యవసర పరిస్థితులు ఎదురైతే ఎలాస్పందించాలో, పోలీసు విభాగంతో సమన్వయం ఎలా ఉండాలో కూడా సూచనలు ఇచ్చారు. ప్రతి అధికారికి ఎన్నికల హ్యాండ్‌బుక్‌ను సరిగ్గా చదవాలని, చిన్న చిన్న తప్పిదాలు కూడా పెద్ద విమర్శలకు దారితీసే అవకాశం ఉండటంతో కచ్చితత్వాన్ని పాటించాలనిసూచించారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒకో ఓటు విలువను కాపాడాల్సిన బాధ్యత తమ భుజాలపై ఉందని వ్యాఖ్యానించిన డీఈవో అశోక్‌కుమార్, పోలింగ్ స్టేషన్‌లో శాంతి భద్రతలు, సజావుగా జరిగే పోలింగ్ ప్రక్రియ ప్రజల నమ్మకాన్ని పెంచుతుందని తెలిపారు.మాస్టర్ ట్రైనర్ చంద్రశేఖర్ బ్యాలెట్ పేపర్ హ్యాండ్లింగ్‌పై ప్రత్యక్ష ప్రదర్శన ఇస్తూ, ఎక్కడ పొరబాట్లు జరుగుతాయో ఉదాహరణలతో వివరించారు. ఓటు రహస్యతను కాపాడటం ప్రతి అధికారికి ప్రధమ కర్తవ్యమని తెలిపారు.

పాల్గొన్న అధికారులు నోట్‌లు తీసుకుంటూ శిక్షణలో చురుకుగా పాల్గొన్నారు. ఎన్నికల నాడు ఉదయం పోలింగ్ ప్రారంభం నుండి రాత్రి మెటీరియల్ హ్యాండోవర్ వరకు అనుసరించాల్సిన ప్రతి పద్ధతిపై సమగ్ర అవగాహన పొందారు.సమాజానికి పారదర్శక ఎన్నికలు అందించడమే తమ లక్ష్యమని అధికారులు పేర్కొంటూ కార్యక్రమం ముగిసింది.

### మొదటి దశ పోలింగ్ సిబ్బంది

# ర్యాండమైజేషన్ పూర్తి

ఆశిష్ సాంగ్వాన్ జనరల్ అబ్జర్వర్ సత్యనారాయణ రెడ్డి సమక్షంలో నిర్వహించారు. ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూర్యాండమైజేషన్ జరిపించారు. 157 గ్రామ పంచాయతీలు , 1444 వార్డులలో ఎన్నికల గురించి అవసరమైన 1457 టీంలు ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్న గ్రామ పంచాయతీలకు సంబంధించి ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధుమోహన్,సిపిఓ డిపిఓ ఇతర సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## త్రాగునీరు లేక ఇబ్బందులు పడుతున్న కాలనీవాసులు



**ఇందల్వాయి డిసెంబర్ 9 ( ప్రజా జ్యోతి న్యూస్ )**

ఇందల్వాయి మండలంలోని గంగారం తండా పంచాయతీ పరిధిలో త్రాగునీరు కోసం ప్రజలు కటకటాలు లెక్కిస్తున్నారు, త్రాగు నీటికి బదులు మురికి నీరు రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ మంగళవారం కాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేస్తూ ఇందల్వాయి మండల కేంద్రంలోని సర్వీస్ రోడ్డును దిగ్బంధనం చేశారు, పంచాయతీ కార్యదర్శి తో పాటు కారోబార్ కు ఎన్నిసార్లు విన్నవించిన తమ సమస్య పరిష్కారం కావడం లేదని నిరసన వ్యక్తం చేస్తూ రోడ్డుపై ఖాళీ బిందెలతో రాస్తారోకో నిర్వహించారు, పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యం మూలంగానే తాగు నీరుకు బదులు మురికి నీరు వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు, తక్షణమే పంచాయతీ అధికారులు చర్యలు తీసుకొని నీటి కొరతను తీర్చార డిమాండ్ చేశారు, లేదు యెడల ఎమ్మెల్యే భూపతిరెడ్డి తో పాటు జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు, గత మూడు మాసాల నుండి తమకు సమస్యలు ఉన్నప్పటికీ పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు, ఇందలవాయి మండల కేంద్రంలోని సర్వీస్ రోడ్డును పూర్తిగా దిబ్బధన చేసి రాకపోకలను నిలిపివేశారు, జిల్లా స్థాయి అధికారులు వచ్చేవరకు తమ నిరాశన కొనసాగుతుందని పేర్కొన్నప్పటికీ పోలీసులు ఆందోళన కారులను సముదాయించారు,

## ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ముందుంటాం

**బోధన్ డిసెంబర్ 09 (ప్రజాజ్యోతి)**

గ్రామంలో ఎటువంటి సమస్యలు ఉన్న వాటిని పరిష్కరించడంలో ముందుంటానని మెట్టు రేఖా అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మెట్టు రేఖా మంగళవారం ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు తనకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపిస్తే గ్రామంలో ఎటువంటి సమస్యలు ఉన్న వాటిని పరిష్కరిస్తానని అన్నారు. అలాగే ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని గ్రామ ప్రజలకు అందేలా కృషి చేస్తామని అన్నారు. తనకు ఓటేసి గెలిపిస్తే అభివృద్ధిలో ముందుండేలా చూస్తామని అన్నారు. ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి అత్యంత మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ కూరెళ్ళ శ్రీధర్, ఆంజనేయులు, మహిళలు గ్రామస్థులు పాల్గొన్నారు.



# పంచాయితీ ఎన్నికల నిర్వహణపై పీవోలకు శిక్షణ



**నాగిరెడ్డిపేట్,డిసెంబర్09(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలో రెండవ విడతలో నిర్వహించనున్న పంచాయతీ ఎన్నికలు సందర్భంగా డిఎల్పీవో సురేందర్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని ఆర్య వైశ్య సంఘ భవనంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అంశాలపై ప్రిసైడింగ్ అధికారులకు టీఓటిలచే ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహించారు.ఈ సందర్భంగా పోలింగ్ రోజు వ్యవహరించాల్సిన విధివిధానాలను,ఎన్నికల పోలింగ్ ముగిసిన వెంటనే కౌంటింగ్ చేపట్టే అంశాలపై శిక్షణ ఇచ్చారు. డిఎల్పీవో మాట్లాడుతూ పోలింగ్ సమయంలో ఎలాంటి తప్పులు దొర్లకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని,ఎన్నికల నిర్వహణలో స్టేజ్-2 రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమైందని తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ,ఓట్లలెక్కింపు, ఉపసర్పంచ్ ఎన్నిక నిర్వహణ పూర్తి పారదర్శకంగా జరిగేలా చూడాలన్నారు.ఎలాంటి పొరపాట్లకు, వివాదాలకు తావులేకుండా ప్రశాంత వాతావరణలో ఎన్నికల నిర్వహణ జరిగేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, ఇంచార్జి ఎంపీవో ప్రకాష్,ఎన్నికల అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీకి బి.ఎన్. ఫౌండేషన్

# క్రీడాకారుడు ఉదయ్ కిరణ్ ఎంపిక



**గాంధారి, డిసెంబర్ 09 (ప్రజాజ్యోతి)** సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ వాలీబాల్ చాంపియన్‌షిప్‌కు బామన్ నాయక్ స్పోర్ట్స్ ఫౌండేషన్‌లో శిక్షణ పొందుతున్న ప్రతిభావంతుడు ఉదయ్ కిరణ్ ఎంపికయ్యారని ఫౌండేషన్ అధ్యక్షురాలు సేవంత తెలిపారు.నవంబర్ 18న తెలంగాణ విశ్వవిద్యాలయం క్రీడా మైదానంలో జరిగిన ఎంపిక ట్రయల్స్‌లో ఉదయ్ కిరణ్ అద్భుత ప్రతిభ కనబరచడంతో ఆయన్ని నిర్వాహకులు జట్టులోకి ఎంపిక చేసినట్లు వివరించారు. ఈ నెల 8వ తేదీ నుంచి రాజమండ్రిలోని జే.ఎన్.టి.యూ విశ్వవిద్యాలయంలో జరగనున్న సౌత్ జోన్ పోటీల్లో ఆయన తెలంగాణ విశ్వవిద్యాలయానికి ప్రాతినిధ్యం వహించనున్నారు.గ్రామీణ క్రీడాకారులకు నాణ్యమైన శిక్షణ అందిస్తూ, జాతీయ స్థాయికి ఎంతోమంది క్రీడాకారులను తీసుకెళ్తున్నామని ఫౌండేషన్ చీఫ్ ప్యాట్రాన్ గుగ్లోత్ సురేందర్ తెలిపారు. ఉదయ్ కిరణ్ ఎంపికతో ఫౌండేషన్‌లో ఉత్సాహం నెలకొంది.ఎంపికైన క్రీడాకారుడిని ఫౌండేషన్ బాధ్యులు లక్ష్మణ్ రాథోడ్, బాలకృష్ణ, రామకృష్ణ, సోనియా, దశరథ్, సౌమ్య తదితరులు అభినందించారు.

## దుబ్బని శ్రీకాంత్‌కు మద్దతుగా గ్రామస్థుల ప్రకటన

**రాజంపేట డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి)** రాజంపేట గ్రామంలో నిర్వహించిన సమావేశంలో కొంతమంది గ్రామస్థులు సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న దుబ్బని శ్రీకాంత్‌కు తమ మద్దతును ప్రకటించారు. గత పదేళ్ల క్రితం జరిగిన ఎన్నికల్లో ఆయన ఓడిపోయినప్పటికీ, ఈసారి అవకాశం ఇవ్వాలని గ్రామ పెద్దలు, స్థానిక యువకులు అభిప్రాయపడ్డారు. పాత సర్పంచ్‌ల పాలనపై అసంతృప్తి వ్యక్తం చేసిన వారు, గ్రామ అభివృద్ధి పనులు సరిగా జరగలేదని, కొన్ని వర్గాలకే ప్రయోజనం కలిగించే విధంగా నిర్ణయాలు తీసుకున్నారని ఆరోపించారు. గ్రామ ప్రజలందరికీ సమాన సేవలు అందించే నాయకత్వం అవసరమని, అందుకే మార్పు కోరుకుంటున్నట్లు వారు పేర్కొన్నారు. దుబ్బని శ్రీకాంత్ గతంలో గ్రామంలో చేసిన సేవలు, చేపట్టిన కార్యక్రమాలను గుర్తుచేస్తూ, ఈసారి ఆయనను గెలిపించాలని ప్రజల అభిప్రాయాన్ని వెల్లడించారు. గ్రామ అభివృద్ధికి కొత్త నాయకత్వం అవసరమని సమావేశంలో పాల్గొన్నవారు చెప్పారు.




## సోనియా గాంధీ జన్మదినం ఘనంగా జరుపుకున్న కాంగ్రెస్ నాయకులు



**రాజంపేట డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో యూపీఏ సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి ఆమె దీర్ఘాయుష్షు, ఆరోగ్యంతో ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట గ్రామ అధ్యక్షులు బెస్ట్ చంద్రం, కిసాన్ సెల్ అధ్యక్షులు జూకంటి సుధాకర్ రెడ్డి, కోఆప్షన్ మాజీ నెంబర్ హైమద్ అలీ, మాజీ చైర్మన్ కటికే బాలాజీ, డైరెక్టర్ సాయిబాబా, శ్రీరామ్, సురేష్, కిసాన్ సెల్ గ్రామ అధ్యక్షులు నంద్యాల సురేష్, బీసీ సెల్ అధ్యక్షులు తొడంగల్ సిద్ధరాములు, మొగిలిపల్లి రమేష్, జమీల్, దొబ్బల భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

### ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించండి

### సర్పంచ్ అభ్యర్థి టెక్రియాల్ లావణ్య - రమేష్




**సదాశివనగర్ డిసెంబర్ 9 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలం లింగంపల్లి గ్రామంలో ఎన్నికల వేడి తారస్థాయికి చేరుకుంది. సర్పంచ్ అభ్యర్థి లావణ్య %-% రమేష్ ప్రజలను కలుసుకుంటూ తన ప్రచారాన్ని వేగవంతం చేస్తున్నారు.
“అవకాశం ఇవ్వండి%ొ% అభివృద్ధి చేసి చూపిస్తా” అనే నినాదంతో ఇంటింటికీ వెళ్లి గ్రామ ప్రజలకు తన అభిప్రాయాలను వివరించారు. మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుపై వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. గ్రామంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని, పారిశుద్ధ్యం, రహదారులు, తాగునీటి సదుపాయాల మెరుగుదల కోసం కృషి చేస్తానని అన్నారు.
ప్రచారంలో భారీగా పాల్గొన్నారు

## వార్షికోత్సవానికి ముస్తాబైన అయ్యప్ప ఆలయం



**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి డిసెంబర్ 9** బీబీపేట మండల కేంద్రంలో గల హరిహర పుత్ర అయ్యప్ప స్వామి 8వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయాన్ని రంగులతో లైట్లతో అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ స్వామి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డిసెంబర్ 10,11,12 తేదీలలో ఆలయ వార్షికోత్సవాలు జరుపబడునని తెలిపారు. అలాగే ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా డిసెంబర్ 10,11,12 తేదీలలో శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామివారి ఎనిమిదో వార్షికోత్సవం గురు స్వామి ఉన్ని కృష్ణన్ నంబూద్రి చేతుల మీదుగా జరుపబడునని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో బీబీపేట మండల అయ్యప్ప స్వామి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరుచున్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్న ఉద్యోగులు




**ఎల్లారెడ్డి, డిసెంబర్-9(ప్రజా జ్యోతి)** రెండోవ విడత సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఇతర మండలాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల కోసం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ను మంగళవారం నాడు సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ తహర బేగం మాట్లాడుతూ మొదటిరోజు కొంతమంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా వారి ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తెలిపారు. ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈనెల 12వ తేదీలోపు మిగిలిన సర్వీసు ఉద్యోగులందరూ ఈ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకొని విధులకు వెళ్లాలని సూచించారు.

# తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయన్న

## డిసెంబర్ 10న,135వ వర్ధంతి

## డా.పోలం సైదులు

**రామారెడ్డి డిసెంబర్ 09 (ప్రజా జ్యోతి)**

పాలమూరు ముద్దుబిడ్డ,బహుజనుల సింహస్వప్నం,నిమ్నకుల పేదప్రజలపాలిట ఆరాధ్యదైవంలా పేరుగాంచిన పండుగ సాయన్న 1860 - 1890 కాలానికి చెందినవాడు.మహబూబ్ నగర్ కు సమీపంలోనున్న నవాబుపేట మండలం,మెరుగోనిపల్లి గ్రామంలో తల్లి సాయమ్మ,తండ్రి అనంతయ్యకు జన్మించారు.సోదరుడు లక్ష్మయ్య ఉన్నారు.తండ్రి వృత్తిరీత్యా ముదిరాజ్ వంశీయులు కావడంతో చేపలు పడుతూ జీవనం కొనసాగించేవారు.సాయన్నకు చిన్నతనం నుండియే గ్రామీణ క్రీడలపట్ల మక్కువ ఎక్కువని తెలుస్తుంది.20 కిలోలరాయిని అవలీలగా ఒంటిచేత్తో పైకిఎత్తగలిగే సామర్థ్యం,5 యాటపిల్లలను అమాంతంగా ఎత్తుకోని గుట్టపైకి తీసుకెళ్ళే బలశాలి,పెద్దపులితో ఒంటరిపోరుచేసి మరుగున పెట్టించిన ధీరశాలి అని తెలుస్తుంది.ఆరోజుల్లో ప్రజాస్వామిక పాలనకు అవకాశంలేదు.నిజాం పాలకుల చేతుల్లో సంస్థానాల ఆధారంగా పాలనగావించబడుతున్న తరుణం.ఆ కాలంలో రజాకార్లు,భూస్వాములు,పెత్తందార్ల అరాచకాలు,ఆగడాలకు అంతేలేని సంధర్భం.అంతా గడీల ముసుగులో పాలనగావించబడేది.న్యాయాలకు తావేలేని సంధర్భం.ఆపాలనలో పేదలు,నిమ్న కులస్తులు,ప్రజలు ఎలాంటి అవస్థలు పడ్డారో "వ్రాస్తే రామాయణమంతా - చెబుతే మహాభారతమంతా" ఉంటుంది.పండుగ సాయన్న తండ్రి అనంతయ్య దొరల వద్ద కొంతభూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేయడానికి పూనుకొని,భూమిలో నీటికోసం బావి తోవ్వడంతో పుష్కలమైన జలం లభించింది.దానితో మంచి దిగుబడినిచ్చే పంట పండుతుండటంతో వాటిపై దొరల కన్నుపడి,కాజేయాలనే నెపంతో,అనుమతులు లేకుండా బావి త్రవ్వడానే నిందమోపి,ఇతర రకరకాల నేరాలను అంటగట్టి,బంధించి చింతబర్రెలతో చితకబాదినట్లు తరతరాలుగా మౌఖికంగా చెప్పే వివిధ కథలద్వారా తెలుస్తుంది.ఇంకా ఇదే సందర్భంలో సాయన్న చిన్నమ్మపై అత్యాచారం జరగడం,వీటన్నింటినీ గమనించి,పరిశీలించిన సాయన్నను పోరాటానికి ఉసిగొల్పాయని తెలియకనే తెలుస్తోంది.ఆ తర్వాత ఆయన కర్రసాము,కత్తిసాము,గుర్రపుస్వారీ పలురకాల విద్యలను నేర్చుకుని,తన మిత్రులతో కలిసి ఒక సైన్యం ఏర్పరచుకొని,నిజాం పెత్తందార్లకు ఎదురుతిరిగి,సాయుధ పోరాటానికి సిద్ధమై,ఆకలితో అలమటిస్తున్న పేద ప్రజలకు బుక్కెడు అన్నం పెట్టడానికి భూస్వాముల గోదాములపై



దాడిచేసి దాన్యాన్ని తీసుకెళ్లి పేదల ఆకలితీర్చి,పేదల పాలిట పెన్నిధిగా మారారు.ఇదొక్కటే తన లక్ష్యం కాదు.మొదటగా పట్టెడన్నం పెట్ట డమే ఆనాటి విప్లవం.కానీ క్రమంగా పరిణితి చెందుతూ అణగారిన బహుజనులకు చదువుకోవాలని పిలుపునిస్తూ,చైతన్యపరుస్తూ ముందు కెళ్లారు.అలాగే కుల నిర్మూలనకు పూనుకొని అన్నదానాలు,సహపంక్తి భోజనాలు పెట్టడంతోపాటు,పేదరిక కారణంతో పెళ్లిళ్లు చేయలేని వారికి నూతన వస్త్రాలు,తాళిబొట్టు,మెట్టెలు దానం చేస్తూ,ప్రజలకు ఎల్లమ్మ ,మైసమ్మలాంటి గుడులు కట్టిస్తూ గొప్ప మానవతావాదిగా పేరుగాంచారు.కాలక్రమేణా పరిణామక్రమంలో భాగంగా తనదళాన్ని పునరుద్ధరించుకుంటూ ఎప్పటికప్పుడు తమ శిక్షణలో మెరుగులు దిద్దుకుంటూ,తుపాకీ పేల్చడం నేర్చుకుంటూ,పలురకాల ఆయుధాలను సేకరించడం జరిగింది.ప్రజల్లో పండుగ సాయన్నపై పెరుగుతున్న ఆదరణను చూస్తూ,పరిశీలిస్తూ జీర్ణించుకోలేక భూస్వాములు కరణం పటేల్,నాగిరెడ్డి దొర,ఖాన్సాబ్ లు సాయన్నను అంతమొందించడానికి ప్రణాళికలు రచించి,నిజాంపై ఒత్తిడితెచ్చి,ప్రణాళికాయుతంగా స్నేహితులతో పథకం వేస్తూ,రాంపూర్ కు చెందిన పెత్తందార్లు,తెలుగు నరసమ్మ ఇంటికొచ్చి బెదిరించి,సాయన్న వివరాలు సేకరించి,ఆరుగురు స్నేహితులతో కలిసి పార్టీచేసుకుంటున్న సాయన్నపై 60 మందిగల నిజాంసైన్యంతో ముట్టడించి,తప్పుడు కేసులు బనాయించి,అరెస్ట్ చేసి, జైల్లో పెట్టించడం జరిగింది.ఇంకేముంది ప్రజల్లో ఒకింత ఆగ్రహం మొదలై సాయన్నను విడుదల చేయాలనే నినాదంతో ఆ ఊరి సత్తూరిరాములు గౌడ్,పరహా తుల్లా,బేగ్ సాబ్,రుక్మారెడ్డి,రాఘవులు అనే పెద్దమనుషులతో కలిసి,వనపర్తి మహారాణి అయినటువంటి శంకరమ్మపై ఒత్తిడి తేవడంతో,మొదటినుంచి గమనిస్తున్న రాణి,ప్రజల ఆదరాభిమానాలు పొందిన సాయన్న విడుదలకై నిజాం రాజు మీర్ మహమూద్ అలీని కలిసి విజ్ఞప్తి చేయడంతో,పదివేల రూపాయల జమానత్ కట్టాలని ఆదేశిస్తూ,"మార్ మత్.చోడో" (చంపకండి. వదిలేయండి) అనే హుకుం జారీచేశారు.ఆ డబ్బును రాణిగారే కట్టడం విశేషం.శంకరమ్మ నలుగురు పెద్దమనుషులతో పాలమూరుకు చేరుకోగానే ప్రజలు వారికి పూలతో బ్రహ్మరథం పట్టారంటే ప్రజల మనసుల్లో సాయన్న ఎలా కీర్తించబడుతున్నారో అర్థంగాక మానదు.కానీ అనతికాలంలో ఎస్పీతో జంగ్ జలాల్ ఖాన్,మోహితి మిన్ సాబ్ భూస్వాముల మద్దతుతో పథకం ప్రకారం "మార్ .మత్ చోడ్ "(చంపేయండి. వదలకండి) ఒక్క ముగింపు చుక్క(ఫుల్ స్టాప్)ని అటుఇటుగా చిత్రీకరించి సాయన్నకు మరణశిక్ష విధించి,తలనరికి మొండెం ఒకదగ్గర,తల ఒకదగ్గర విసిరేశారని తెలుస్తుంది.వెంటనే ప్రజల ఆగ్రహం కట్టలు తెంచుకోని వందలసంఖ్యలో ఎస్పీ కార్యాలయాన్ని ముట్టడించి దాడిచేయగా అదిచూసిన ఎస్పీ అక్కడికక్కడే గుండెపోటుతో మరణించడం,సాయన్న మరణాన్ని సంతోషంతో ప్రభుత్వ వసతిగృహంలో దావత్ చేసుకుంటున్న నాగిరెడ్డి,వెంకట్రావు,పెద్దిరెడ్డి,రాంరెడ్డి తదితర భూస్వాముల జాడను తెలుసుకున్న ప్రజానీకం చుట్టుముట్టి తగలబెట్టడంతో వారు ఆమంటల్లోనే మాడిమసైపోయినట్లు సంచార జాతులు చెప్పే కథలద్వారా తెలుస్తుంది.

"సింహాలు చరిత్ర రాసుకోకుంటే,వేటకుక్కలు రాసిందే చరిత్ర అవుతుందన్నట్లు" గత 165 సంవత్సరాలుగా బహుజనుల ఆరాధ్యదైవంలా పేరొంది,ప్రతి ఏటా మొహరం రోజుల్లో ఆగష్టు 8న జయంతి, డిసెంబర్ 10న వర్ధంతి సందర్భంగా ప్రజలతో పూజలందుకుంటున్న

మహావీరుడు చరిత్రను కావాలనే కనుమరుగు చేశారా? అనే అనుమానం కలుగకమానదు.ఎంతో సాంకేతిక పరిజ్ఞానం కలిగి "గోరంతను కొండంతచేసి ప్రజలముందు ఉంచే తరుణం"లో ఉన్నాకూడా,ఒకవ్యక్తి నిస్వార్థంగా,నిష్పక్షపాతంగా ప్రజలపాలిట ఆరాధ్యదైవంలా మారి,సమస్యల్లో ఉన్నవారికి చేయూతనివ్వడానికి శతాబ్దంన్నర కాలంక్రిందట తెలంగాణను పాలించే నిజాంకాలంలో,అప్పట్లో వారి పరిపాలనలో భాగంగా రజాకార్లు,భూస్వాములు,పెత్తందార్ల చేతుల్లో సామాన్య ప్రజలు అష్టకష్టాలు పడుతున్న సందర్భంలో,వారికి ఎదురుతిరిగి,ఒక్కడితో ప్రారంభించి,తనకంటూ ఒక సైన్యాన్ని ఏర్పరచుకొని పాలకుల గుండెల్లో నిద్రించి,సామాన్య,పేద,బహుజనుల పాలిట దేవుడిలా మారి,ఎందరికో మార్గనిర్దేశకులయ్యి,రాబోయేతరాల ఉజ్వల భవిష్యత్తుకై పోరాట బాటలువేసి,ఆ ప్రజల కోసమే తన ప్రాణాలను త్యాగంచేసిన ఆ మహావీరుడి చరిత్రను ఎందుకు కనుమరుగుచేస్తున్నారో అర్థంకాని పరిస్థితి.నిజాం పాలనపై ఎదురుతిరిగి తెలంగాణ సాయుధపోరాటం గావించి,ప్రజల పక్షాననిలిచి,తమ ప్రాణాలను లెక్కచేయకుండా త్యాగంచేసిన కొమరం భీమ్,చాకలి ఐలమ్మ చరిత్ర అందరికి అందుబాటులోకి వచ్చిన విదంగా,వారికీ సమకాలీకులైన పండుగ సాయన్న చరిత్రకు అధికారిక గుర్తింపు రావాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ఇంతటి గణనీయమైన చరిత్ర కలిగిన పండుగ సాయన్న గురించి అధ్యయనం చేసి,కనుమరుగైన చరిత్రను వెలుగులోకి తెచ్చి ప్రజల ముంగిట్లో ఉంచి,ఆయన జయంతి,వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రబుత్వాలపైననే ఉన్నది.సమాజం సైతం ఇలాంటి వీరుల చరిత్రను సజీవంగా ఉంచుతూ,అందరికీ తెలుసేవిధంగా కార్యక్రమాలకు పూనుకోవాలని ఆశిద్దాం.

### గాంధారి సర్పంచ్ అభ్యర్థి మమ్మాయి రేణుక - సంజీవ్ యాదవ్

# ప్రజల్లో ఉత్సాహం జ్వాలనం

### "అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా" ప్రచారంలో కీలక నినాదం

**గాంధారి, డిసెంబర్ 09 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండల కేంద్రంలో సర్పంచ్ ఎన్నికల వేడి రోజురోజుకు పెరుగుతోంది. సర్పంచ్ అభ్యర్థి మమ్మాయి రేణుక %-% సంజీవ్ యాదవ్ జంట గ్రామ ప్రజల్లో విస్తృత ప్రచారం నిర్వహిస్తూ, ఓట్ల యజమానులను ప్రత్యక్షంగా కలుసుకుంటున్నారు. ప్రచారం ప్రారంభం నుంచే ప్రజల్లో మంచి స్పందన కనిపించడం ప్రత్యేకత.ప్రచారంలో మాట్లాడిన మాజీ సర్పంచ్ సంజీవ్ యాదవ్ మాట్లాడుతూ, "గ్రామ అభివృద్ధి కోసం మరో అవకాశం ఇవ్వండి%ొ% అభివృద్ధి చేసి చూపిస్తా" అని నినాదం చేశారు. ఆయనతో పాటు రేణుక యాదవ్ ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, ప్రతి ఇళ్లవారి అభిప్రాయాలను ఓపికగా విన్నారు.ప్రత్యేకంగా మహిళలు, యువత, వృద్ధులు వారి ప్రచారానికి ముందుకు వచ్చి మద్దతు తెలపడం ప్రచారానికి ఊపునిచ్చింది. గ్రామంలో ఉన్న తాగునీరు, రోడ్లు, విద్యుత్, మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించేందుకు తాము కట్టుబడి




ఉన్నామని మమ్మాయి రేణుక %-% సంజీవ్ యాదవ్ ప్రజలతో హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా అభ్యర్థులు, నాయకులు కలిసి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ,

"మీ అమూల్యమైన ఓటు బ్యాటు గుర్తుపై వేసి మమ్మల్ని గెలిపించండి. గ్రామ అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలన మా లక్ష్యం" అని కోరారు.

## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి డిసెంబర్ 9**

బీబీపేట మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగామంగళవారం చివరి రోజు కావడంతో జోరందుకున్న ప్రచారం. ప్రచారంలో బిబిపేట గ్రామపంచాయతీ పదో వార్డు లో జోరుగా ప్రచారం జరుగుతుంది. ప్రతి ఇంటింటికి వెళ్లి పదో వార్డు అభివృద్ధి గురించి అభ్యర్థి మహమ్మద్ ఆసిఫ్ గారు తను గెలిచిన తర్వాత ఐదు సంవత్సరాలలో ఇప్పుడు ఎలా అయితే తిరుగుతున్నానో ఐదు సంవత్సరాలు కూడా మీ ముందే ఉంటూ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో 10 వార్డ్ మెంబర్ అభ్యర్థి మహమ్మద్ ఆసిఫ్ తో పాటు వార్డ్ సభ్యులు శేఖర్ సలీం శ్రీకాంత్ గణపతి బాగులు భూమయ్య శ్రీకాంత్ రమేష్ శేఖర్ మహేష్ నాగరాజు అబ్దుల్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు



## చిన్న మల్లారెడ్డి గ్రామపంచాయతీ 8వ వార్డు నుండి

# కమ్మరి రాధాకు మద్దతుగా గ్రామస్తులు

**కామారెడ్డి రూరల్ డిసెంబర్ 9 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం, చిన్న మల్లారెడ్డి, గ్రామపంచాయతీ ఎన్నికల వేళ చిన్న మల్లారెడ్డి గ్రామంలో రాజకీయ చర్చలు వేడెక్కుతున్నాయి. 8వ వార్డు నుండి అభ్యర్థిగా పోటీ చేస్తున్న కమ్మరి రాధాకు గ్రామంలోని పలువురు నాయకులు, పెద్దలు, మహిళా సంఘాల ప్రతినిధులు తమ మద్దతును ప్రకటించారు. స్థానికంగా నిర్వహించిన సమావేశంలో మాట్లాడిన గ్రామ పెద్దలు, వార్డు అభివృద్ధి కార్యక్రమాల్లో రాధా ఇప్పటివరకు చూపిన చురుకుదనం, ప్రజలతో మమేకం, సమస్యల పరిష్కారంలో తీసుకున్న ముందడుగు వంటి అంశాలను గుర్తుచేశారు. ఈ సందర్భంగా వారు, గ్యాస్ పొయ్యి పై గుర్తు కేటాయించబడిన ఆమె అభ్యర్థిత్వానికి గ్రామస్థులు విస్తృతంగా స్పందించాలని కోరారు గ్రామంలోని యువత, మహిళలు, వృద్ధులు పాల్గొన్న ఈ సమావేశం ప్రశాంతంగా కొనసాగింది. రాబోయే ఎన్నికల్లో తమ వార్డు మరింత



అభివృద్ధి చెందాలనే ఆకాంక్షతో గ్రామ ప్రజలు ఏకమై అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది.

# గ్రామ అభివృద్ధికి అవకాశం కల్పించండి

## అభ్యర్థి తుపాకుల రాజేందర్ గౌడ్

**రామారెడ్డి డిసెంబర్ 09 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండలం రామారెడ్డి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మీ తుపాకుల రాజేందర్ గౌడ్ కత్తెర గుర్తు కేటాయించడం జరిగింది. మీ అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని కోరుతూ గ్రామ అభివృద్ధికి కృషి చేయడానికి ఒక్క అవకాశం కల్పించాలనిగ్రామంలో చేయబోయే ముఖ్యమైన పనులు అందరికీ అన్ని విధాలుగా కులమత బేధాలు, భేషరతుగా స్వచ్ఛందంగా సేవ చేయడానికి మీ ముందుకు వచ్చిన మీ అభ్యర్థి ని ఆశీర్వదించండి. పారదర్శక పాలన గ్రామం ముందుకు వెళ్లడానికి కృషి చేస్తాను,గ్రామ సభలను ప్రతి నెలా నిర్వహించడం. అన్ని అభివృద్ధి పనుల ఖర్చులను గ్రామ ప్రజల ముందు స్పష్టంగా ప్రకటించడం,అవినీతి లేని స్వచ్ఛమైన పాలన,శుద్ధమైన నీటి సదుపాయం,ప్రతి ఇంటికి 24/7 తాగునీటి సప్లై అందించే దిశగా కొత్త బోర్లు, పైపులైన్ మరమ్మత్తులు,నీటి ట్యాంకు శుభ్రతపై ప్రత్యేక దృష్టి,గ్రామ రోడ్ల అభివృద్ధి, ప్రధాన రోడ్లను సిసి రోడ్లుగా అప్‌గ్రేడ్ చేయడంవీధివీధికి రోడ్, డ్రైనేజ్ సిస్టమ్ పూర్తి చేయడం,కాల్వలు,చిన్న చిన్న మరమ్మత్తు,పాఠశాలల్లో బెంచ్‌లు, ఫ్యాన్‌లు, డిజిటల్ క్లాస్‌రూమ్ ఏర్పాటు, పదవ తరగతి,ఇంటర్ విద్యార్థులకు ఫ్రీ స్టడీ మెటీరియల్,మహిళల అభివృద్ధి, స్వయం సహాయక సంఘాలు బలోపేతం చేయడం,మహిళల కోసం నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు,రైతుల సంక్షేమం,గ్రామంలో రైతు వేదిక నిర్మాణానికి కృషి,రైతులకు రైతు భరోసా, పీఎం కిసాన్ లాంటి సంక్షేమ పథకాలను రైతులకు అందించే దిశలో రుణాలపై,సాగునీరు లభ్యత పెంపు,ఎరువులు, విత్తనాల సరఫరా బలోపేతానికి కృషి చేస్తూ, రైతుల



కొరకు సహకార సంఘం నుండి గోదాం ఏర్పాటు చేసి నిరంతరం ఎరువులు లభ్యమయ్యే విధంగా సులభతరం చేయడం,ఆరోగ్యం, శుభ్రత ప్రతి వారానికి ఆరోగ్య శిబిరాలు,చెత్త సేకరణ వ్యవస్థను బలోపేతం గ్రామంలో డిజిటల్ హెల్త్ ఐడి కార్డ్‌లకు సహాయం

**యువతకు ఉద్యోగ అవకాశాలు**

క్రీడా సామగ్రి, ప్లేగ్రౌండ్ విస్తరణ,పెద్దల సంక్షేమంవృద్ధులకు నెల నెలా ఆరోగ్య పరీక్ష వృద్ధులకు గ్రామంలో అక్కడక్కడ విశ్రాంతి భవనాలను నిర్మించడం,పెన్షన్లకు పూర్తి సహకారం,సమస్యలు మీ సమస్యలే నా సమస్యలుగా భావించి తక్షణమే సమస్యను పరిష్కరిస్తాను,పేద కుటుంబాలకు అత్యవసర సహాయం,గ్రామంలోని పండుగలు,అన్ని వర్గాల పండగలకు, గ్రామ దేవతలకు పూర్తిత బాధ్యత వహిస్తా,మీ ఆశీర్వాదం తో మీలో ఒకడిగా ప్రజాసేవ చేయడానికి మీ ముందుకు వచ్చిన మీ యొక్క అభ్యర్థి తుపాకుల రాజేందర్ గౌడ్ కు మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తు కు ఓటు వేసి ఆశీర్వదించగలరని గ్రామాభివృద్ధికి కృషి చేయడానికి ముందుంటానని కోరుతున్నా అని ప్రచారంలో చివరి రోజు భాగంగా సాయంత్రం ఐదు గంటలలోపు ప్రచారాన్ని ముగించారు.

## ఈసన్నపల్లిలో భారీ ప్రచార ర్యాలీ

**రామారెడ్డి డిసెంబర్ 09 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలోని ఈసన్నపల్లి గ్రామంలో మంగళవారం స్థానిక ఎన్నికల ప్రచారంలో భాగంగా సర్పంచ్ అభ్యర్థి లింగాపురం శంకర్ భారీ ఎత్తున మహిళలు, పురుషులు, యువకులతో, ప్రచార వాహనంతో పాటు బ్యాండ్ సౌండ్ సిస్టం తో గ్రామంలో భారీ పెద్ద ర్యాలీని నిర్వహించారు. సర్పంచ్ అభ్యర్థి శంకర్ మాట్లాడుతూ ఆశతో ఉన్న వాడికి అధికారం ఇస్తే దోచుకు తింటాడు..! అదే అభివృద్ధి కోసం పాటుపడేవారికి అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తాడు.

నిత్యం ప్రజలలో ఉండే వ్యక్తిని, మన గ్రామం కోసం అహర్నిశలు పాటు పడతాను, ముఖ్యంగా వృద్ధుల కోసం, మహిళల కోసం, పాఠశాల అభివృద్ధి కోసం, విద్య వైద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి యువతకు నైపుణ్యమైన విద్యను అందించే దిశగా భావితరాలకు సేవ చేయడానికి మీ ముందుకు వచ్చానని, అభిమానంతో ఆదరించి మీ అమూల్యమైన ఓటును ఫుట్బాల్ గుర్తుకు వేసి గ్రామ అభివృద్ధికి కృషి చేయడానికి అవకాశాన్ని కల్పించాలని కోరుతూ గ్రామంలోని ప్రధాన వీధుల గుండా అంగరంగ వైభవంగా ప్రచారాన్ని కొనసాగించి సాయంత్రం ఐదు గంటల వరకు ప్రచారం ముగించారు.



## జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య

**నాగిరెడ్డిపేట్,డిసెంబర్ 9 (ప్రజాజ్యోతి):**

జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన మండలంలోని గోలిలింగాల గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం గోలిలింగాల గ్రామానికి చెందిన పిట్ల పోచయ్య(42) వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగించేవాడని,గత సంవత్సరం వ్యవసాయ పనులు చేస్తూఉండగా ప్రమాదవశత్తు పడిపోవడంతో ఎడమచేయి మనికట్టు వద్ద గాయమై చేయి విరగడంతో,చికిత్సతో పాటు ఆయుర్వేదం చికిత్సను చేయించిన గాయం మానకపోవడంతో ప్రతినిత్యం తనలో తాను బాధపడుతూ ఉండేవాడని సోమవారం రాత్రి కుటుంబ సభ్యులు అందరం నిద్రించగా వేకువ జామున 4 గంటలకు మేలుకో వచ్చి భర్త పోచయ్యను చూడగా పూరి గుడిసెలో ఉన్న వాసానికి చీరతో వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని మృతుడి భార్య రాణి ఫిర్యాదులో పేర్కొన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## వాహనాల తనిఖీలలో పట్టుబడ్డ మద్యం

**ఎల్లారెడ్డి, డిసెంబర్-9(ప్రజా జ్యోతి)**



ఎల్లారెడ్డి మండలంలోని మంగళవారం మెదక్, ఎల్లారెడ్డి ప్రధానరహదారి పై మల్లయ్యపల్లి గేటు వద్ద ఫ్లైయింగ్ సర్వేలన్స్ టీం వాహనాలు తనిఖీ చేస్తుండగా మెదక్ జిల్లా పాపన్నపేట్ మండలం పాత లింగయ్యపల్లి గ్రామానికి చెందిన చింతకాయల రమేష్ అనే వ్యక్తి తన ఆటో నెంబర్ టీ ఎస్ 35 టీ 6506 గల ప్యాసింజర్ ఆటోలో మద్యం తీసుకుపోతుండగా మూడు కాటన్ల మద్యం (25 లీటర్లు విలువ 28000/-)పట్టుకొని సీజ్ చేసి అట్టి ఆటో మద్యంను ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ లో అప్పగించి దరఖాస్తు ఇవ్వగా ఎల్లారెడ్డి పోలీసులు కేసు నమోదు చేయడమైనదని ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేష్ అన్నారు.

# మెల్లకుంట తండా అభివృద్ధికి తనవంతు కృషి చేస్తా...

## సర్పంచ్ అభ్యర్థి రామావత్ దేవీసింగ్

**నాగిరెడ్డిపేట్, డిసెంబర్ 09(ప్రజాజ్యోతి):**

నాగిరెడ్డిపేట్ మండలంలోని మెల్లకుంట తండా గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి రామావత్ దేవిసింగ్అవకాశం ఇవ్వండి మెల్లకుంట తండా అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ప్రతి ఇంటికి వెళ్లి తన ప్రచారాన్ని వేగవంతం చేస్తున్నారు. గ్రామ అభివృద్ధి నినాదంతో ముందుకు వచ్చిన దేవీసింగ్ ప్రజల మధ్య పర్యటిస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ పరిష్కార మార్గాలను వివరించారు. తండా భవిష్యత్తుకు సుస్థిరమైన మార్పు తీసుకురావడమే తన లక్ష్యమని దేవీసింగ్ తెలిపారు. గ్రామంలో తాగునీరు,పారిశుద్యం, లైటింగ్,మౌలిక సదుపాయాల వృద్ధికి కృషి చేస్తానని ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింట తిరుగుతూ అవకాశం ఇవ్వండి గ్రామాభివృద్ధికి కృషి చేస్తా అనే నినాదంతో ప్రతి ఓటరు దగ్గరికి వెళ్లి ఓట్లను అభ్యర్థిస్తున్నారు. మీ అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తుపై వేసి వేసి భారీ మెజారిటీతో తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని ఓట్లను అభ్యర్థిస్తున్నారు



## కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా లోకోటి సుదర్శన్ రావు

కామారెడ్డి రూరల్ డిసెంబర్ 9 (ప్రజాజ్యోతి)

గ్రామాభివృద్ధి పట్ల తన అచంచల నిబద్ధతను ప్రజలకు తెలియజేస్తూ, కామారెడ్డి మండలంలోని ఇస్రోజీవాడి గ్రామ సర్పంచ్ పదవికి లోకోటి సుదర్శన్ రావు ఘనంగా తన అభ్యర్థిత్వాన్ని ప్రకటించారు. గ్రామ ప్రజల ఆదరణ, కామారెడ్డి పట్టణ అధ్యక్షులు గ్రామానికి వచ్చి లోకోటి సర్దన్ రావుని ఘనంగా అధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు ఈ కార్యక్రమంలో గుడుగుల శ్రీను తిరుపతి సంతోష్ ఆశీర్వాదాలను పొందుతూ ముందుకు సాగుతున్న ఆయన, గ్రామాన్ని అభివృద్ధి మార్గంలో నడిపేందుకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసినట్లు తెలిపారు. సుదీర్ఘ కాలంగా గ్రామ ప్రజల కోసం పనిచేస్తూ, ప్రతి ఇంటికి అందుబాటులో ఉండే నాయకుడిగా పేరును సంపాదించుకున్న సుదర్శన్ రావు, గ్రామ సమస్యలను సమగ్రంగా అధ్యయనం చేసి వాటికి శాశ్వత పరిష్కారాలు చూపించేందుకు సిద్ధంగా ఉన్నారు. ముఖ్యంగా, త్రాగునీటి సమస్యలు, రైతుల కష్టాలు, రహదారి మరమ్మతులు, కాల్వల శుద్ధి, గ్రామ పరిశుభ్రత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు.

యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, మహిళా సంఘాల బలోపేతం, వృద్ధులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి చేకూరేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. పంచాయతీ నిధుల పారదర్శక వినియోగం, గ్రామంలో శాంతి%-%భద్రతల పర్యవేక్షణ, అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం ఆయన ప్రధాన లక్ష్యాల్లో భాగమని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు కూడా సుదర్శన్ రావుకు విశేష స్పందన ఇస్తూ, ప్రజలతో కలిసి పనిచేసే నాయకుడిగా తమ ఆశలను ఆయన మీద



పెట్టుకున్నారు. "గ్రామం మారాలంటే నాయకుడు మారాలి%"% నిజాయితీ ఉన్న వ్యక్తి ముందుకు రావాలి" అంటూ పలువురు గ్రామస్తులు ఆయన అభ్యర్థిత్వానికి మద్దతు తెలిపారు. ఇస్రోజీవాడి గ్రామ అభివృద్ధి శంకుస్థాపన సుదర్శన్ రావు అభ్యర్థిత్వంతోనే ప్రారంభమవుతుందని గ్రామ ప్రజలు నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో ఆయన విజయం సాధిస్తారనే భావన గ్రామ వ్యాప్తంగా కనిపిస్తోంది

## స్థానిక ఎన్నికలకు సర్వం సిద్ధం

### ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా

రామారెడ్డి డిసెంబర్ 09 (ప్రజా జ్యోతి)



రామారెడ్డి మండల పరిధిలోని 18 గ్రామాలలో సర్పంచ్ మరియు వార్డు సభ్యులకు రెండవ సార్వత్రిక ఎన్నికలు ఈనెల 11న జరుగుతున్నాయి. ఈ ఎన్నికల నేపథ్యం లో భాగంగా 18 మంది స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులు, ఐదుగురు (5) జోనల్ అధికారులు,166 మంది ప్రిసైడింగ్ అధికారులు మరియు 232 మంది ఇతర పోలింగ్ సిబ్బందిని నియమించారు.ఎన్నికలు నిర్వహించే అందరు సిబ్బంది. ముందుగా ఒకరోజు 10 వ రోజు ఉదయం 7:00 గంటలకు రిపోర్ట్ చేయాలి.ఎన్నికలు సజావుగా జరిగేలా చూసేందుకు అవసరమైన ఎన్నికల సామగ్రిని పంపిణీ చేయడానికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు), రామారెడ్డిని నియమించినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె. నాగేశ్వర్ ప్రకటించారు.

రామారెడ్డి మండల ప్రజలందరూ 11వ తేదీ న ఉదయం 7:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు తమ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని అభ్యర్థించారు.

## నోటుకు అమ్ముడు పోకు ఆగం గాకు: మాలే పావని

- గ్రామ అభివృద్ధి కై బాండ్ రాసి బరిలోకి
- పార్టీ ఫిరాయింపుదారులకు కాదు నిబద్ధతకు ఓటెయ్యండి
- మద్యానికి,డబ్బుకు అమ్ముడు పోతే వారికి మీరు బానిసలని మర్చిపోవద్దు
- రైతుల మోటార్లు కాలిపోతే 1500లకే చేపిస్తా
- స్వచ్ఛమైన మినరల్ వాటర్ సరఫరా

భిక్కనూరు, డిసెంబర్ 9 (ప్రజాజ్యోతి)

భిక్కనూరు మండలం మల్లుపల్లి గ్రామానికి చెందిన మాలే పావని ప్రస్తుతం జరగనున్న ఎన్నికల్లో బ్యాట్ గుర్తుతో సర్పంచ్ అభ్యర్థిగా ఇంటింటి ప్రచారంలో భాగంగా వినూత్నమైన పద్ధతిలో గ్రామస్తులకు తాము చేయబోయే అభివృద్ధి పనులను గురించి 100 రూపాయల బాండ్ పేపర్ రాసి గ్రామస్తుల్లో భరోసాను కల్పిస్తూ, గెలుపు అనంతరం బాండ్లో రాసిన ఏ ఒక్క అభివృద్ధి చేయకపోయినా ప్రజాక్షేత్రంలో చట్టబద్ధమైన, న్యాయబద్ధమైన విధంగా రాజీనామాకు సిద్ధపడతానని తెలిపింది.

అభివృద్ధి కార్యక్రమాలు

1 వీధి దీపాలు ఎల్ఈడి లైట్లు
2 రెండు కూడళ్ళు కలిసే చోట సీసీ కెమెరాలు ఏర్పాటు
3 డ్రైనేజీ వ్యవస్థ లేని చోట నూతన డ్రైనేజీ
4 సీసీ రోడ్ల నిర్మాణం




5 మహిళల కోసం బతుకమ్మ కుంట వద్ద లైట్లు మంచి రోడ్డు
6 కోతుల నివారణకు చర్యలునోట్లకు అమ్ముడుపోయి
8 విద్యార్థులకు గ్రంథాలయ ఏర్పాటు
9 కుల సంఘాల,దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తా
10 పల్లె దావఖాన ఏర్పాటు

బాండ్ పేపర్లో రాసిన పై అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టని యెడల గ్రామం సాక్షిగా రాజీనామాకు సిద్ధమని, నోట్లకు అమ్ముడుపోయి ఆగం కావద్దని, సుస్థిరమైన పాలనను అందించే వారిని ఎన్నుకోవాలని, గ్రామాన్ని ప్రగతి పథంలో నడిపే సదవకాశాన్ని ఇచ్చి బ్యాట్ గుర్తుకు మీ అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాజంపేటలో ప్రచారం శరవేగం

### చివరి రోజున అభ్యర్థుల ముమ్మర తిరుగుడు



రాజంపేట డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి)

రాజంపేట మండల కేంద్రంలో మంగళవారం సర్పంచ్ ఎన్నికల ప్రచారం చివరి రోజు భారీ ఉత్సాహంతో సాగింది. అభ్యర్థులు ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలుసుకుని మద్దతు కోరారు. నేటితో ప్రచారం ముగియడంతో ప్రతి అభ్యర్థి తన శక్తినంతా ఉపయోగించి జోరుగా ప్రచారం నిర్వహించాడు. ఈ సందర్భంగా రాజ్యాధికార పార్టీ సర్పంచ్ అభ్యర్థి మెత్తల అనిల్ పటేల్, గ్రామ ప్రజలతో మాట్లాడి ఉంగరం గుర్తుకు ఓటు వేసి తమకు ఆశీర్వాదం అందించాలని కోరారు.

## బాన్స వాడ -మొండిసడక్ రోడ్డుపై దారుణం..ఒకరు మృతి

గాంధారి, డిసెంబర్ 09 (ప్రజాజ్యోతి)

గాంధారి మండలంలోని మొండి సడక్ చౌరస్తా దాటిన తరువాత బాన్సువాడ%-%మొండిసడక్ ప్రధాన రహదారిపై నిర్లక్ష్యం మరో ప్రాణాన్ని బలితీసుకుంది. టైర్ పంచర్యడంతో ఇసుకతో నిండిన ట్రాక్టర్-ట్రాలీని ఎలాంటి జాగ్రత్తా సూచనలు లేకుండా రోడ్డుపైనే నిలిపివేయడం పెద్ద ప్రమాదానికి దారితీసింది. ఈ ప్రమాదంలో నరసాపూర్ గ్రామానికి చెందిన సోమరిపేట లింగయ్య (60) విషాద మరణం చెందాడు. బాన్సువాడ నుండి పశువుల దాణా కొనుగోలు చేసి మొండిసడక్






వైపు స్వగృహానికి వెళ్తున్నప్పుడు ముందున్న ట్రాలీ కనిపించకపోవడంతో ఆయన వాహనం నేరుగా ట్రాలీని ఢీకొట్టింది. ఢీకొట్టిన తీవ్రతకు లింగయ్య అక్కడికక్కడే మృతి చెందారని ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు.ప్రమాద వివరాలు తెలియడంతో పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్. ఐ ఆంజనేయులు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కామారెడ్డి మండల విద్యాశాఖ అధికారి ఎల్లయ్య

కామారెడ్డి రూరల్ డిసెంబర్ 9 ప్రజా జ్యోతి

కామారెడ్డి మండలం లింగయ్య పల్లి చిన్న మల్లారెడ్డి తిమ్మక పల్లి ప్రభుత్వ పాఠశాలను అకస్మాత్తుగా తండ్రి చేసిన కామారెడ్డి మండల విద్యాశాఖ అధికారీ ఎల్లయ్య తనిఖీ చేశారు విద్యార్థులకు సృజనాత్మక విద్యలు రాయడం చదవడం రావాలని సూచించారు ప్రతిరోజు పిల్లలు బడికి తప్పకుండా వచ్చేలా చేయాలని సూచించారు మధ్యాహ్న భోజన పథకాన్ని సందర్శించారు మధ్యాహ్నం భోజనం మెనూ ప్రకారం పిల్లలకు అందించాలని వంట ఏజెన్సీ తో మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ఉపాధ్యాయ బృందం సి ఆర్ పి లు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు



# నాడు ఉప సర్పంచ్ నేడు సర్పంచ్

**కామారెడ్డి రూరల్ డిసెంబర్ 9 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామ అభివృద్ధి పథంలో మరో అడుగు ఉప సర్పంచ్‌గా గుర్తింపు %-% ఇప్పుడు సర్పంచ్ అభ్యర్థిగా చిందం మల్లేష్ బరిలో ఇస్రోజీవాడి గ్రామ రాజకీయాల్లో కీలకమైన మార్పులకు నాంది పలుకుతూ, గ్రామ ఉప సర్పంచ్‌గా ప్రజలకు చేరువై సేవలందించిన చిందం మల్లేష్ ఇప్పుడు సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ నిర్ణయం గ్రామ ప్రజల్లో విశేష ఆసక్తిని రేకెత్తించింది.గత పదవీకాలంలో ఉప సర్పంచ్‌గా పనిచేసిన సమయంలో గ్రామ సమస్యలను దగ్గరగా అర్థం చేసుకుని, పరిష్కార మార్గాలను అమలు చేయడంలో మల్లేష్ ముందంజలో ఉన్నారు. ముఖ్యంగా:తాగునీటి సమస్యలు పరిష్కారంగ్రామ రహదారుల మెరుగుదలడ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధిశుభ్రతలో క్రమబద్ధతప్రజలతో నిత్యం అందుబాటులో ఉండటం అలాంటి సేవలతో మల్లేష్ గ్రామ ప్రజల్లో విశ్వాసం మరియు సానుభూతి సంపాదించారు.సర్పంచ్ పదవిలోనూ మరింత పారదర్శకతతో, గ్రామ అభివృద్ధి శైలిని ఆధునికంగా మార్చే దిశగా ముందుకు సాగడానికి తాను సిద్ధమయ్యానని మల్లేష్ మీడియాకు తెలిపారు. "ఇస్రోజీవాడిని ఆదర్శ గ్రామంగా మలచటం నా లక్ష్యం. ప్రజలు ఆశీర్వదిస్తే, గ్రామ అభివృద్ధి నా ఏకైక అజెండా" అని ఆయన పేర్కొన్నారు. గ్రామంలోని పెద్దలు, యువత, మహిళలు మల్లేష్ అభ్యర్థిత్వానికి స్వాగతం పలుకుతున్నారు. గ్రామంలో శాంతి, ఐక్యత, అభివృద్ధి కోసం మల్లేష్ వంటి నాయకులు అవసరమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. గ్రామ ప్రజల ఆశీర్వాదాలు, మద్దతుతో విజయాన్ని సాధించి, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు పనిచేస్తానని మల్లేష్ ??న్ధంగా చెప్పారు.



## దోమకొండ సర్పంచ్ అభ్యర్థి పున్న లక్ష్మణ్ భారీ బైక్ ర్యాలీ





**దోమకొండ డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి)**

దోమకొండ సర్పంచ్ అభ్యర్థి పున్న లక్ష్మణ్ భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామం ప్రజలు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పలు సమస్యలు తెలుసుకొని వాటిని తీర్చే విధంగా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు పారిశుద్ధ కార్మికుల సమస్యలు తెలుసుకున్నారు ముఖ్యంగా ఎక్కువ మంది నీటి సరఫరా సమస్యను వివరించారు అని అన్నారు.

యాభై పడకల ఆసుపత్రికి కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే అన్ని పథకాలు సకాలంలో అందెల చేస్తానని అన్నారు. మరి ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరిస్తానని మురుగు నీటి నిల్వలు లేకుండా చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# అభివృద్ధి రాజకీయ అనుభవంతోనే సాధ్యం

### - మాలే పెద్దొల్ల నారాయణ
### - ఉపసర్పంచిగా, రెండుసార్లు వార్డు మెంబర్‌గా చేసినా అనుభవం

**భిక్కనూరు, డిసెంబర్ 9 (ప్రజాజ్యోతి)**

భిక్కనూరు మండలం మల్లు పల్లి గ్రామానికి చెందిన మాలే పెద్దల నారాయణ కత్తెర గుర్తుతో సర్పంచి బరిలో ఇంటింటి ప్రచారం చేస్తూ, గతంలో ఉప సర్పంచ్ గా వార్డు మెంబర్ గా చేసిన అనుభవాన్ని చూసి కొత్త వారికి కాకుండా అభివృద్ధిలో భాగమైన వారిని గెలిపించుకోవాలని ఓటర్లను ఆకర్షించే విధంగా హామీలను వివరిస్తూ ప్రచారం చేస్తున్నాడు.


**అభివృద్ధి కార్యక్రమాలు**

1 మురికి కాలువల పరిశుభ్రత
2రోడ్ల మరమ్మత్తులు మరియు వీధి దీపాలు
3మంచినీటి సదుపాయం
4గ్రామానికి నలువైపులా లైటింగ్ ఏర్పాటు చేస్తానని
5రైతు సంక్షేమం కోసం ఎల్లవేళల కృషి చేస్తానని
6 ప్రభుత్వ పాఠశాల ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని
7 గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తానని



ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామస్తులకు హామీ ఇస్తూ, కత్తెర గుర్తుకు ఓటు వేసి విజయాన్ని కట్టబెట్టాలని, గ్రామస్తులను అభ్యర్థిస్తూ ప్రచారాన్ని కొనసాగించాడు.

## ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి



**నిజామాబాదు రూరల్: డిసెంబర్, 9 (ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం లోని మోపాల్ మండలం సిర్పూర్ గ్రామంలో మంగళవారం స కాంగ్రెస్ పార్టీ నుండి బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి రేణుక రవిని గెలిపించాలని సూచించారు. రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా రేణుక ఉంగరం ఓటు వేసి గెలిపించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ములో సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పథకాలను మహిళలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు వడ్డీ లేని రుణాలు ఇస్తూ పెద్దపీటా వేశారని అన్నారు. గ్రామ సర్పంచ్ లను గెలిపిస్తే గ్రామాలు అభివృద్ధి చెంద్తుయని పేర్కొన్నారు. కావున ఉంగరం గుర్తుకు ఓటు వేసి రేణుక రవి ని సర్పంచ్ గా అధిక మెజార్టీతో గెలించాలి కోరారు. రాబోయే రోజులో సిర్పూర్ కి అన్ని విధాలా తాను అండగా ఉంటానని చెప్పురు. ఈ కార్యక్రమం లో ఏఎంసి చైర్మన్ ముప్పా గంగారెడ్డి, మండల అధ్యక్షులు సాయిరెడ్డి, పిసిసి డెలిగేటు శేఖర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు తిరుపతి, శ్రీకాంత్ గ్రామ ప్రజలు, వి డి సి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి

**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 9 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన మంగళవారంతో రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అలాగే సోనియా గాంధీ జన్మదినం పురస్కరించుకొని కులస్పూర్ లో తెలంగాణ ప్రదాత సోనియా చిత్ర పటానికి రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి. భూపతిరెడ్డి పాలాభిషేకం చేశారు. తదుపరి కులస్పూర్ లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి లక్ష్మారెడ్డి ని గెలిపించాలని సూచించారు. రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థి లక్ష్మారెడ్డి కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ములో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పథకాలకు మహిళలకే పెద్దపిటా వేసిన అయన గ్రామ సర్పంచ్ లను గెలిపిస్తే గ్రామాలు అభివృద్ధి చెంద్తుయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో డిసిసి అధ్యక్షులు నగేష్ రెడ్డి, ఏఎంసి చైర్మన్ ముప్పా గంగారెడ్డి, మండల అధ్యక్షుడు సాయిరెడ్డి, పిసిసి డెలిగేటు శేఖర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు సాయన్న, దిల్వార్ హుస్సేన్, వీడీసీ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# గీత దాటితే వాత తప్పదు

ధర్పల్లి: డిసెంబర్,10 ( ప్రజా జ్యోతి)

ధర్పల్లి సర్పంచ్, వార్డ్ మెంబర్ల అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వారి ప్రచార సమయంలో నిబంధనలు పాటించాలని ధర్పల్లి ఎమ్మార్వో శాంత తెలిపారు.

అభ్యర్థులు తమ ప్రచార వాహనాలకు ఉదయం ఆరు నుంచి రాత్రి 10 వరకు అనుమతులు ఉన్నాయి కానీ ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 వరకు మాత్రమే మైకుల కు పర్మిషన్ ఉంది అయితే సాయంత్రం 6 గంటల తర్వాత రాత్రి 10 గంటల వరకు తమ వాహనాలకు అనుమతి ఉంది కానీ మైకులు, సౌండ్ బాక్స్ లకు అనుమతి 10 గంటల వరకు లేదని గీత దాటితే వాత తప్పదని ఆమె తెలిపారు



# విద్యార్థులు పోటీ పరీక్షలలో రాణించడం అభినందనీయం

## 'దీన్ దయాళ్ స్పర్శ్' వేతనాలకు ఎంపికైన 11మంది సత్యశోధక్ విద్యార్థులు




**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 9 (ప్రజా జ్యోతి)**
విద్యార్థులు పోటీ పరీక్షలలో రాణించడంఅభినందనీయమని పాఠశాల స్థాయి విషయ పరిజ్ఞానంతో పాటు జనరల్ నాలెడ్జ్, కరెంట్ అఫైర్స్ లపైన అవగాహణ పెంచుకోవాలని సిరికొండ మండలంలోని సత్యశోధక్ పాఠశాల ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ ఆర్. నర్సయ్య అన్నారు. భారత తపాలాశాఖ ఆధ్వర్యంలో 'దీన్ దయాళ్ స్పర్శ్ యోజన' పిలాటలి ఉపకార వేతనాల కొరకు నిర్వహించిన పిలాటలి ప్రిలిమినరీ, ప్రాజెక్ట్ లెవల్-2లో ప్రతిభ కనబరిచిన సత్యశోధక్ పాఠశాలకు చెందిన 11మంది విద్యార్థులు రూ. 6 వేల రూపాయల ఉపకార వేతనాలకు ఎంపికైనారు. రాష్ట్ర స్థాయిలో ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు ప్రతి తరగతికి పది మంది చొప్పున 40మంది విద్యార్థులు ఎంపిక చేయగా అందులో సత్యశోధక్ పాఠశాలకు చెందిన 11మంది ఉండడం విశేషం. అని అన్నారు. పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న కె. రుగ్వేద, యస్. చైత్ర, వై. సాన్విక, ఆర్. ఐశ్వర్య, ఎం. మేఘన,7వ తరగతి కె. నిత్యశ్రీ, 8వ తరగతి యస్.కార్తీక, టి. శ్రీనిధి, 9వ తరగతి డి. రిషిక, యస్. శ్రీ చైతన్య, యన్. ప్రిన్స్ లు పిలాటలి ప్రాజెక్ట్ విభాగంలో వివిధ అంశాలపై తపాలా స్టాంపులను సేకరించి వాటి చారిత్రాత్మక వివరాలను తమ నైపుణ్యంతో తెలుపుతూ ప్రాజెక్టులను రూపొందించి సమర్పించి ఇట్టి ఉపకార వేతనాలకు ఎంపిక కావడం జరిగిందని. సత్యశోధక్ పాఠశాలలో ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ ఆర్. నర్సయ్య ప్రత్యేక జ్ఞాపికలను అందించి సత్కరించడమైనది. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ విద్యార్థుల్లో వినూత్న ఆలోచనలను అంతర్గతంగా దాగిఉన్న సృజనాత్మకతను వెలికి తీయుటకు ఇలాంటి పోటీ పరీక్షలు దోహదపడతయాని వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు తపాల శాఖ విడుదల చేసిన స్టాంపుల పైన అవగాహన కల్గివుండాలని వాటి సేకరణ అలవాటుచేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తా

## కలకొండ విద్యాసాగర్



**బోధన్ డిసెంబర్ 07 (ప్రజాజ్యోతి)**
పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధికి అనుక్షణం పాటుపడుతూ ప్రజలకు అందుబాటులో ఉండేందుకు అహర్నిశలు కృషి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి కలకొండ విద్యాసాగర్ అన్నారు. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం వడ్డేపల్లి గ్రామంలో మంగళవారం సర్పంచ్ అభ్యర్థి కలకొండ విద్యాసాగర్ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నో ఏళ్లుగా వెనుకబడి ఉన్న గ్రామాన్ని ఎవరు కూడా పట్టించుకున్న పాపన్న పోలేదని అన్నారు. అవకాశం కల్పిస్తే గ్రామ రూపురేఖలు మారుస్తానాని తెలిపారు. సర్పంచ్ గా అవకాశం కల్పిస్తే మరింత అభివృద్ధి చేసేందుకు వీలు కలుగుతుందని అన్నారు. తనకు ఎన్నికల అధికారులు కత్తెర గుర్తు కేటాయించడం జరిగిందని కావున గ్రామ ప్రజలు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రామస్తులను కోరారు.

# గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా: సుండు నర్సయ్య



**బోధన్ డిసెంబర్ 09 (ప్రజాజ్యోతి)**
నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం ధర్మారం గ్రామంలో మంగళవారం సర్పంచ్ అభ్యర్థి సుండు నర్సయ్య ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామస్తులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ జోరుగా ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ గా పోటీ చేస్తున్నా తనకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి సుండు నర్సయ్య మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి పనులు చేసి ధర్మారం గ్రామాన్ని ఆదర్శ గ్రామముగా తీర్చిదిద్దుతామని అన్నారు. గ్రామ ప్రజలు తనను ఆదరించాలని కోరారు. ప్రజల కోసం పనిచేస్తానని,ఎప్పుడు ఏ సమస్య వచ్చినా, ప్రజలకు అందుబాటులో ఉండి పని చేస్తానాని అన్నారు. గ్రామంలో రోడ్లు,డ్రైనేజిల నిర్మాణం చేపడుతానని,రెవెన్యూ, ఇరిగేషన్,కరెంట్ సమస్య, తాగు నీటి,సమస్య, పరిష్కరిస్తామని, ప్రజల కోసం పనిచేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రజలు బ్యాట్ గుర్తుకే ఓటు వేసి నన్ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలన్నదే తమ లక్ష్యం అని స్పష్టం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో గ్రామ యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమనికి తలవంచి పనిచేస్తా.

## సర్పంచ్ అభ్యర్థి రిజ్వానా పర్వీన్ ఏకార్ పాషా

**రెంజల్, డిసెంబర్ 09 ( ప్రజాజ్యోతి):**
ప్రజా సంక్షేమనికి తల వంచి పనిచేస్తానని,గ్రామంలో ఎటువంటి సమస్యలు ఉన్న వాటిని పరిష్కరించడంలో ముందుంటానని సాటాపూర్ సర్పంచ్ అభ్యర్థి రిజ్వానా పర్వీన్ ఏకార్ పాషా అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా రెంజల్ మండలం లోని సాటాపూర్ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రిజ్వానా పర్వీన్ మంగళవారం ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ప్రధాన కాలనీలా గుండా ర్యాలీగా తిరుగుతూ ఇంటింటికి ఇంటింటికి వెళ్లి కత్తెర గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాలుగా సర్పంచ్ లేక గ్రామంలో సమస్యలు ఎక్కువయ్యాయని వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని డ్రైనేజీలు మురికితో నిండిపోయాయని అన్నారు. అంతేకాకుండా గ్రామంలో తాగు నీటి సమస్య ఉందని అన్నారు. గ్రామ ప్రజలు తనకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపిస్తే గ్రామంలో ఎటువంటి సమస్యలు ఉన్న వాటిని పరిష్కరించి గ్రామ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తా అన్నారు. అలాగే ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని గ్రామ ప్రజలకు అందేలా కృషి చేస్తామని అన్నారు. తనకు ఓటేసి గెలిపిస్తే గ్రామం అభివృద్ధిలో ముందుండేలా చూస్తామని అన్నారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యంత మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఖదీర్, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తా.

## మహమ్మద్ రహిమ బేగం ఇస్మాయిల్

**బోధన్ డిసెంబర్ 09 (ప్రజాజ్యోతి)**
గ్రామంలో ఎటువంటి సమస్యలు ఉన్న వాటిని పరిష్కరించడంలో ముందుంటానని మహమ్మద్ రహిమ బేగం ఇస్మాయిల్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని ఎమ్మెస్సి ఫారం గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మహమ్మద్ రహిమ బేగం ఇస్మాయిల్ మంగళవారం ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కత్తెర గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాలుగా సర్పంచ్ లేక గ్రామంలో సమస్యలు ఎక్కువయ్యాయని వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని డ్రైనేజీలు మురికితో నిండిపోయాయని అన్నారు. అంతేకాకుండా గ్రామంలో తాగు నీటి సమస్య ఉందని అన్నారు. గ్రామ ప్రజలు తనకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపిస్తే గ్రామంలో ఎటువంటి సమస్యలు ఉన్న వాటిని పరిష్కరించి గ్రామ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తా అన్నారు. అలాగే ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని గ్రామ ప్రజలకు అందేలా కృషి చేస్తామని అన్నారు. తనకు ఓటేసి గెలిపిస్తే గ్రామం అభివృద్ధిలో ముందుండేలా చూస్తామని అన్నారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యంత మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలోవిజయ్ కుమార్,బషీర్, యూసఫ్, మియాజాని గ్రామ మహిళలు, యువకులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

